Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
20-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 98

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై
## హైకోర్టు ఆగ్రహం

పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న

వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం




2లో

## రైతులకు కేంద్రం శుభవార్త

24న పిఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది.



2లో

## మరోమారు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

నేటి ఢిల్లీ సిఎం ప్రమాణానాకి హాజరు

పనిలోపనిగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ

రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై చర్చ

# పెండింగ్‌లో 'ప్రాధాన్యం'

ఆర్థిక బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ కొత్త సూత్రం

15 రోజులకోసారి సీఎం, డిప్యూటీ సీఎంల భేటీ?

టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బీఆర్ఎస్ హయాంలోని బిల్లుల చెల్లింపుపై చర్చ



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లుల మంజూ రు క్రమంలో వస్తున్న అపవాదులు, ప్రతిపక్షాలు మోపు తున్న నిందలకు చెక్ పెట్టేలా అందుబాటులో ఉన్న నిధుల ను బట్టి ప్రాధాన్యతల వారీగా మంజూరు చేయాలని భావి స్తోంది. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు ప్రతి 15 రోజులకోసారి సమా వేశం కావాలని, ఈ బిల్లులపై చర్చించి అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలని నిర్ణయించినట్టు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకుగాను టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి ఈ సమావేశంలో చర్చించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటారని తెలుస్తోంది. ప్రతినెలా రాష్ట్ర ఖజానాపై పెద్దభారం పడకుండా, తక్కువ నిధులతో ఎక్కువమందికి ప్రయోజనం కలిగే విధంగా ఉండే బిల్లులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాలల్లో పుస్తకాలు, క్రీడా పరికరాల సరఫరా, మెడికల్ బిల్లులు, ఆరోగ్యశ్రీ ట్రస్టు, సర్పంచ్‌లకు రూ.5 లక్షల లోపు బిల్లులను వీలున్నంత త్వరగా

2లో




వందశాతం మళ్లీ

# మనదే అధికారం

అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ

బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై



## ఎప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం

ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో

2లో

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి

ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం

ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం

నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా

2లో



### మానవసేవే మాధవసేవ అన్నది
## మన హైందవర ధర్మం

ప్రపంచం యావత్తూ భారత్ వైపు అందుకే చూస్తోంది

పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం

తిరుపతి దేవాలయాల ఎక్స్‌పోలో మంత్రి లోకేశ్ వెల్లడి

తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ

**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్‌పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు..

2లో





# రైతులకు కేంద్రం శుభవార్త

అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి. ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..



# మరోమారు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఢిల్లీ వెళుతున్నారు. గురువారం ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాత్రికిఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల విడుదల అంశంపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సాయంపై అభ్యర్థన చేయనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కూడా భేటీ కానున్నారు. ఈ భేటీలో ముఖ్యంగా మిర్చి రైతుల సమస్యలపై చర్చ జరగనుంది. ఇటీవల మిర్చి ధర పతనం కారణంగా ఆ రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఈ సమస్యపై కేంద్రం నుంచి సాయం కోరనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు మార్లు కేంద్రానికి లేఖలు రాసి, రైతులకు సరైన ధరలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఈ సమావేశాలు ముగించుకున్న తర్వాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 20వ తేదీ రాత్రి తిరిగి అమరావతికి చేరుకోనున్నారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి ఢిల్లీ కార్యక్రమం తర్వాత అమరావతికి చేరుకుని, అక్కడి ప్రభుత్వ కార్యాలయాల పనులు, తదితర కార్యక్రమాలకు సంబందించిన ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఈ ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారే అవకాశం ఉందని ఆయా వర్గాలు అంటున్నాయి.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి. 'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి.



ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మానసం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# మనవసేవే మాధవసేవ అన్నది మన హైందవర ధర్మం

మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడించారు.. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చన్నారు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్ లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని సూచించారు నారా లోకేష్.. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలని.. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ ల కంటే మన హనుమాన్ శక్తి వంతుడు అని చెప్పాలన్నారు. హారీపోర్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.. మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీ రాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ.. ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రోన్లు, ఏఐ వినియోగంతో భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# ఎప్రిల్ 27 బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు.

## ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మానసం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది.

# పెండింగ్‌లో 'ప్రాధాన్యం'

(మొదటి పేజీ తరువాయి)

క్లియర్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. తద్వారా ఇష్టారాజ్యంగా బిల్లులు ఇస్తున్నారన్న విమర్శలకు చెక్ పెట్టాలనేది అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ పార్టీ పెద్దల ఉద్దేశమనే చర్చ ప్రభుత్వవర్గాల్లో జరుగుతోంది. అంతర్గత విమర్శలకూ తావు లేకుండామరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బిల్లుల మంజూరులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాము చెప్పినా బిల్లులు రావడం లేదనే



అసంతృప్తితో వారున్నారనేది కాంగ్రెస్ పార్టీలో బహిరంగ రహస్యమే. ఈ అసంతృప్తికి కూడా చెక్ పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీలో అంతర్గత విమర్శలకు కూడా తావులేకుండా పెండింగ్ బిల్లుల మంజూరులో ప్రాధాన్యం పాటించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ ప్రాధాన్యతల ప్రకారం అడిగే బిల్లులను కూడా వీలున్నంత త్వరగా క్లియర్ చేసేలా 15 రోజులకోసారి జరిగే సీఎం, డిప్యూటీ సీఎంల భేటీలో నిర్ణయాలు తీసుకుంటారని సమాచారం.

# తాళం వేసిన ఇండ్లే టార్గెట్

## రూ.11 లక్షల విలువ గల సొత్తు రికవరీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ మిట్టపల్లి లక్ష్మణ్‌ను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మెటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ విజయ్(28) అను అతను నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డాడు. వివిధ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఇప్పటి వరకు 40 కేసులు నమోదవగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. గత కొంతకాలంగా మెటపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో మల్లాపూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి రూ.11 లక్షల విలువగల 103 గ్రాముల బంగారం 125.3 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దొంగను చాకచక్యంగా పట్టుకొని సొత్తును రికవరీ చేసిన మల్లాపూర్ ఎస్

# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

## సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

# గుండెపోటుతో మరో లాయర్ మృతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లాయర్లు గుండెపోటు ఘటనలు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కోర్టు ఆవరణల్లో కుప్పకూలుతున్నారు. ఓ కేసుకు సంబంధించి తన క్లయింట్ తరుపున వాదనలు వినిపిస్తున్న లాయర్ వేణుగోపాల్ గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే అక్కడున్న తోటి లాయర్లు, కోర్టు సిబ్బంది హాస్పిటల్‌కు తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందారు. ఇటీవల తెలంగాణ హైకోర్టులో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ కోర్టులో గుండెపోటుతో అడ్వకేట్ మృతి చెందారు. కోర్టు ఆవరణలో ఉన్న బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తుండగా గుండెపోటుకు గురైన వెంకటరమణ మృత్యువాత పడ్డారు. ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. 25 సంవత్సరాలుగా సికింద్రాబాద్ కోర్టులో అడ్వకేట్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ మృతితో లాయర్లు సంతాపం వ్యక్తం చేశారు. వరుస లాయర్ల మరణాలతో సాధారణ ప్రజల్లో కూడా భయం మొదలైంది. లాయర్లు ఈ గుండెపోటు విషయంలో సరైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. నిత్యం వాదనలు, కేసులతో బిజీగా ఉంటున్న లాయర్లు తమ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

## కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

# గండిపేట సమీపంలో కారు బీభత్సం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

# పకడబ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

## ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.





# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

## అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**సూర్యాపేట, (క్రైమ్ మిర్రర్):** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# ఫామ్‌హౌజ్ వీడారు..కానీ ప్రజలను చేరుకోలేరు

## ఉప ఎన్నికలంటూ కార్యకర్తలను నమ్మించే యత్నం

## కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉప ఎన్నికలంటూ ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారు. ఐదు ఏండ్ల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదు. అందుకే కేసీఆర్ ఇలాంటి మెసేజ్ లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా కేవలం కార్యకర్తల్లో ధైర్యం నింపడానికేనని అన్నారు. ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాప్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నారు. కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కేసీఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది చెప్పారు. ఆయనకు చిత్తశుద్దే లేదు. చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారుని ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని బాంబు పేల్చారు. 'సిల్వర్ జూబ్లీ వేడుకలే ఇంపా÷-టగ్ణ÷ంట్. ఈ సీఎం ఇంతలా ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. మనం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ పోయాం. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయి. మీరు సిద్ధంగా ఉండండి. మళ్లీ మనదే అధికారం.. మీరే ఎమ్మెల్యేలు అవుతారఅని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను చామల తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు ఇక నమ్మేస్థితిలో లేరని అన్నారు.

# ప్రతీది గుర్తు పెట్టుకుంటున్నా...



## హోటల్ మూసివేయడంపై కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడతుందని, మొన్న కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా స్వీట్లు పంచినందుకు టీచర్‌ను సస్పెండ్ చేశారని, ఇప్పుడు నా ఫొటో పెట్టుకున్నందుకు టీ హోటల్‌నే మూసివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రతీది గుర్తుపెట్టుకుంటున్నానని.. ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇదే మాట మీద ఉంటానని మీకు మాట ఇస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు టీ షాపు యజమాని బత్తుల శ్రీనివాస్ ఆవేదనతో మాట్లాడుతున్న ఒక వీడియోను షేర్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ బతుకమ్మ ఘాట్ వద్ద గత నాలుగేళ్లుగా 'కేటీఆర్ టీ స్టాల్' నడిపిస్తున్నాడు. హోటల్ బోర్డుపై కూడా కేటీఆర్ ఫొటో పెట్టుకున్నారు. ఇది గమనించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ హోటల్‌ను మూసేయించారు.

## భర్తకు సేవ చేయాల్సి వస్తుందని...

# అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

**సహజ మరణంగా చిత్రీకరణ.. మృతదేహంపై గుర్తులతో అనుమానం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

**బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు : ఎంపీ ఈటల రాజేందర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ.

# ఎడిటోరియల్



## అమెరికా ఫస్ట్ విధానంతో ..పట్టు బిగించే యత్నం

### ప్రపంచం మీద పెద్దన్న పెత్తనం కోసం ట్రంప్ వెంపర్లాట

**రెండోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సాధించాలన్న పట్టుదల కనిపిస్తోంది. అక్రమ వలసదారులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయడం, సుంకాలు పెంచడం, వివిధ దేశాల్లో జోక్యం చేసుకోవడం వంటివన్నీ ఆయన దూకుడు వ్యవహారాన్ని కనబరుస్తున్నారు. వీసా నిబందనలు కఠినంగా అమలు చేయాలని చూస్తున్నాడు. తమగడ్డపై పిల్లను కంటే అమెరికా పౌరసత్వం రాకుండా ఆదేశాలు ఇచ్చారు.**

ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు. మాటల్లో, చేతల్లో తన లక్ష్యం ఆధిపత్యం అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడా కూడా అయన రాజీ ధోరణి వ్యక్తం చేయడం లేదు. సుంకాల తగ్గింపు కుదరదని మోడీకి మొహం మీదే చెప్పేశాడు. తన దేశ హితమే ముందు అన్న విధంగా అమెరికా ఫస్ట్ సిద్దాంతాన్ని ప్రకటించుకున్నాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు వాణిజ్యం మీద దృష్టి సారించినట్లుగా కనిపిస్తున్నది. ప్రధానంగా సుంకాల మీద దృష్టి కేంద్రీకరించాడు. ఒకవైపు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపాలని కోరుతూనే, గాజాపై కబ్జాకు ఉపక్రమించే పరిస్థితి చూస్తున్నాం. దశాబ్దాలుగా భారతదేశంలో ఇతర దేశాల జోక్యం అంగీకరించని ఇండియాకు చైనాతో ఉన్న వివాదం పరిష్కరిస్తామని కూడా పేర్కొన్నాడు. గతంలో ఒబామా కాలంలో ఇదే విషయం ప్రస్తావనకు వస్తే, అప్పటి పీఎం మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించారు. ఏ దేశంతోనైనా నేరుగా చర్చించి తన సమస్యను తాను పరిష్కరించుకునే సత్తా ఇండియాకు ఉందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'గాజా' మీద ఇజ్రాయెల్ యుద్ధాన్ని అక్కడి ప్రధాని నెతన్యాహును ఒప్పించి ఆపించానని చెప్పాడు. షరతుల ప్రకారం హమాస్ వద్ద, అటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఇరుపక్షాల ఖైదీలను విడతలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజా మీద యాజమాన్య హక్కు తనకు ఉంటుందని అక్కడ సముద్రపు ఒడ్డున రిసార్టులు, ఇతర ఏర్పాట్లు చేస్తామని, అందుకు గాజాను ఖాళీ చేయాలని ట్రంప్ తెలిపాడు. ట్రంప్ ప్రకటన నెతన్యాహుకు ఆమోదమే. ఎందుకంటే గాజా నుంచి జనాన్ని ఖాళీ చేయించడమే ఆయన లక్ష్యం. ఇక్కడ వీరిద్దరి ఉద్దేశం ఒక్కటే అని తేలిపోయింది. క్రమంలో హమాస్ తమ వద్ద ఉన్న, అఖరి ఆయుధమైన ఖైదీల విడుదల విషయంలో కొంత ఆలస్యం చేయడమేకాక యుద్ధం, దాడులు మళ్ళీ గాజా ఖాళీ చేయించే విషయంలో నెతన్యాహు, ట్రంప్ కలిసి దాడి చేసే అవకాశం ఉందని అప్రమత్తం అవుతున్నట్టు కనిపిస్తోంది. మరోవైపు తాము గాజా విడిచి ఎటు పోతామని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి 15న హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ వార్నింగ్ జారీ చేశాడు. దీంతో మళ్ళీ గాజా మీద దాడి తప్పదా అనే పరిస్థితి నెలకొన్నది.కొన్నిచోట్ల దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాజాలో పాలస్తీనీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 92 శాతం గృహాలు, 70 శాతం పెద్ద భవనాలు, ఆసుపత్రులు నేలమట్టం అయ్యాయి. నిరాశ్రయులు ఉండడానికి షెల్టర్ లేదు. గాజా పునర్‌నిర్మాణానికి పదిహేను ఏండ్లకు పైగా పడుతుంది. అయితే, యుద్ధం, బాంబుల వల్ల భూమి పనికి రాకుండా అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో గాజాను కబ్జా చేసే పనిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నాడు. అయితే, తాజాగా ట్రంప్ మాటలను చైనా ఖండిస్తూ ముమ్మాటికీ గాజా పాలస్తీనా ప్రజలదే అని పేర్కొంది. ట్రంప్ ఆలోచన ప్రపంచ దేశాలలోని మెజారిటీ ప్రజలు విమర్శిస్తున్నారు. మొత్తానికి ట్రంప్ వ్యవహారం ప్రపంచంపైన ఆధిపత్యం సాధించే దిశగా కొనసాగుతోంది. వాణిజ్యంలోనూ అమెరికా నవంబర్ వన్?గా రాణించాలని తహతహలాడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు ఏం చేస్తాయో వేచిచూడాలి.

మంత్రులు కమిషన్లు లేనిదే పనిచేయడం లేదన్న బిజెపి ఆరోపణలు..ఇప్పుడు కాంగ్రెస్ పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. ప్రతి పనికి 10 నుంచి 15 శాతం కమిషన్ ముట్టచెప్పుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని అంటున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ఈటెల రాజేందర్ తదితరులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇది నిజమా అని ఆలోచించే సమయం ఆసన్నమయ్యింది. కెసిఆర్ ప్రభుత్వ అవినీతి గురించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం కూడా నిధుల కోసం తెలంగాణపై ఆధారపడుతోందన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను సంతృప్తి పరిచేందుకు ఇక్కడ కమిషన్ల కక్కుర్తి మొదలయ్యిందన్న ఆరోపణలు నిజంగానే బాధ కలిగించేవిగా ఉన్నాయి. ఓ రకంగా విపక్ష బిఆర్ఎస్‌కు ఇది అందివచ్చిన అస్త్రం. ఏమాత్రం సమాచారం దొరికినా పట్టుకుని ఏకిపారేసేందుకు వారు సిద్దంగా ఉన్నారు. ఇకపోతే బిల్లులు మంజూరుకు ఓ మంత్రి భార్య నేరుగా కమిషన్లు డిమాండ్ చేస్తోందని కూడా అక్కడా ఇక్కడా గ్రామాల్లో కూడా జనం చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ అవినీతిపై పోరాడుతున్న వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే ఖాయం. ఇప్పటికే కాంగ్రెస్ పాలనా వైఫల్యాల ఆధారంగా కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు.



## నివురుగప్పిన అవినీతి నిప్ప !

కాంగ్రెస్ తానే ఈ బురదలో కూరుకుంటే ఇక చేసేదేమీ లేదు. అలాగే కేంద్రానికి కప్పం కట్టేందుకు అవినీతి కూపంలో దిగితే ప్రజలు గమనిస్తూనే ఉంటారు. బిఆర్ఎస్ ఇలా చేసే మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌ను అవినీతి పార్టీగా ముద్రవేసి పాలన చేస్తున్న కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని సామెత ఉంది. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారని ఇంతకాలం బిఆర్ఎస్ ను విమర్శించి, మనం కూడా అదే ఊబిలో దిగితే కాంగ్రెస్ పార్టీని కూడా ప్రజలు నమ్మరు. ఇంతకాలం బిఆర్ఎస్ పదేళ్ల పాపాల గురించి మాట్లాడారు. ఇప్పుడిక కాంగ్రెస్ అవినీతి గురించి చర్చ మొదలయితే ఆ పార్టీని కాపాడడం కష్టమే. ఎందుకంటే మంత్రులపై సిఎం రేవంత్‌కు పట్టు లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిప్పులేనిదే పొగరాదు. బిజెపి చేసిన ఆరోపణలను రేపు బిఆర్ఎస్ చేస్తుంది. అలాగని కాంగ్రెస్ మడిగట్టుకుని కూర్చున్న పార్టీ కాదు. అవినీతిలో ఆరితేరిన చేయి దానిది. ఇంతకాలం తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పడం లేదని ప్రజలు బిఆర్ఎస్‌ను నిందిస్తున్నారు. వారి పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పాలని, ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పారని అడుగుతూ వచ్చారు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలని అన్నారు నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా ఎంతోకాలం నమ్మించలేరు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగాల్సిందే. రేవంత్ అయినా, రాహుల్ అయినా అవినీతి వ్యయహారంఆలపై చర్చ చేయాల్సిందే. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదస్ మున్సీ కూడా వాటాల కోసం డిమాండ్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవన్నీ ఆరోపణలే కావచ్చు. కానీ నిజం బయటపడితే భగ్గున మండుతుంది. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా రచ్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ

తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే బిఆర్ఎస్ పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం కూడా ఆ పార్టీని దెబ్బతీసింది. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం చూస్తున్నాం. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నా లేకున్నా రచ్చ చేసేందుకు బిజెపికి తోడు బిఆర్ఎస్ కూడా ముందుకు రావడం అంశాలవారీగా కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. బిసి కులగణన,రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ. 55 కోట్లు నిబంధనలకు విరుద్దంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. దీనిపైనా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కాంగ్రెస్ అవినీతి వ్యవహారం అంటూ బిజెపి నేతలు విమర్శలు చేయడం సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపించినంత మాత్రాన ఆరోపణల తీవ్రతను తగ్గించలేం. ఈ క్రమంలో తెలంగాణలో తమపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా మంత్రులు జాగ్రత్తగా ఉండాలి. ప్రజా సమసయలపై శ్రద్ధ పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ ఇప్పటికే అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని కెటిఆర్ గతంలోనే హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్వాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చూపగలవు. అందుకు రాజకీయ నేతలు సిద్దమా కాదా అన్నది చెప్పాలి.

## హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్‌ను దొగించిన ఇన్ఫోసిస్

### కాగ్నిజెంట్ విమర్శలతో రచ్చకెక్కిన విభేదాలు

ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలైన కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. యూఎస్‌లో ఓ దావాపై ఈ ఇరు సంస్థలు గత కొంతకాలంగా పోరాడుతున్నాయి. ఈనేపథ్యంలో ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ పెద్దఎత్తున ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. తమ హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలని ఇన్ఫీ దొంగిలించిందని విమర్శించింది. ఈవిషయాన్ని ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సెస్ అగ్రిమెంట్ ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాలను దుర్వినియోగం చేస్తూ ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిం దంటూ కాగ్నిజెంట్ ఆరోపించింది. అంతేకాదు ఈవిషయంపై ఆడిట్ చేసేందుకు ఆ కంపెనీ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ ట్రైజెట్టో నుంచి వాణిజ్య రహస్యాలను ఇన్ఫోసిస్ దొంగిలించిందని ఆరోపించిన కాగ్నిజెంట్ 2024 ఆగస్టులో అమెరికా కోర్టులో దావా వేసింది. ఈ ఆరోపణల్ని ఇన్ఫోసిస్ తిరస్కరించింది. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగా ఉన్నాయని తెలిపింది. అంతేకాదు.. ప్రస్తుతం కాగ్నిజెంట్‌లో ఉన్న రవికుమార్.. తమవద్ద పనిచేసిన సమయంలో హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ విడుదల చేయడాన్ని ఆలస్యం చేశారని ఇన్ఫోసిస్ ప్రత్యారోపణలు చేసింది. కాగ్నిజెంట్‌లో ఉద్యోగం కోసం ఆయన చర్చలు జరిపారని పేర్కొంది. ఇన్ఫోసిస్ అధ్యక్షుడిగా వ్యవహరించిన రవికుమార్ 2022 అక్టోబర్‌లో ఆ సంస్థను విడిచిపెట్టారు. ఆ మరుసటి ఏడాది జనవరిలోనే కాగ్నిజెంట్‌లో సీఈఓగా చేరారు. ఈ రెండు ఐటీ కంపెనీలు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో పోటీపడుతున్నాయి. ఇన్ఫోసిస్ ఆదాయంలో దాదాపు 7.5 శాతం లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి పొందుతోంది.

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ ఓ ఉగ్రవాది

### బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ ఓ ఉగ్రవాది

### దేశానికి తిరిగి వస్తా..ప్రతీకారం తీర్చుకుంటా..కార్యకర్తలకు మాజీ ప్రధాని హసీనా ఓదార్పు

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేశారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఓ బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 'అవామీ లీగ్ పార్టీ నాయకులు ఓపికగా.. ఐక్యంగా ఉండాలి. నేను నా దేశానికి తిరిగి వస్తా. పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తా. జులై- ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పుల కారణంగా చనిపోలేదు. ఇప్పుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు రుజువు అవుతాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై, అధికారులపై దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనం. ప్రణాళికతోనే నా తండ్రి నివాసాన్ని నాశనం చేశారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగలేదు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి, ప్రజల భద్రత ప్రమాదంలో ఉంది. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో

హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు

అరెస్టు వారెంట్ జారీ చేసింది. మరోవైపు.. యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్‌ను ప్రారంభించింది. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను, చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేస్తున్నట్లు బంగ్లా హోం మంత్రి తెలిపారు. ఇక, హసీనా ప్రభుత్వంలో పనిచేసిన 41 మంది పోలీసు అధికారులను సోమవారం బంగ్లా ప్రభుత్వం



అరెస్టు చేసింది. విద్యార్థుల ఆందోళన సమయంలో వారిని అణచివేశారంటూ 1059 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించింది.

# కుటుంబ పోషణలో మహిళల పాత్ర కీలకం



## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కుటుంబ పోషణలో మహిళల పాత్ర కీలకమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కల్వకుర్తి పట్టణంలోని కేత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా జాబ్ మేళలో ఎంపిక చేసిన 50 మంది మహిళలు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో బుధవారం ఇంటర్వ్యూకి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో ద్వారా 40 మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన మహిళలు శుక్రవారం నుంచి విధులకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన మహళలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత సభ్యులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## నీటి ఎద్దడి రాకుండా చర్యలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఎస్సారెస్పీ డీబీఎం 69 కాలువ నుండి వ్యవసాయం కొరకు విడుదలయ్యే నీటిని నోటిఫైడ్ ఆయకట్ట అంతటికి అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ ద్వారా,అద్దె మోటార్ల ద్వారా త్రాగునీటిని ప్రతి గ్రామంలో అందించుటకు ప్రణాళిక రూపొందించారు. ఎస్సారెస్పీ డీబీఎం ద్వారా వచ్చే నీటిని చివరి ఆయకట్టు వరకు తరలించాలని అక్రమంగా కాలువలపై తూములను ఏర్పాటు చేయరాదని, అక్రమంగా తూముల ద్ఊ సాగు నీటిని మరలించిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈనాడు కార్యక్రమం ఇరిగేషన్ డి ఈ,ఏ ఓ, ఇరిగేషన్ ఏఈ అశోక్,పోలీస్ శాఖ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎల్లకొండలో మారుమ్రోగిన జై భవాని..జై శివాజీ నినాదాలు..!

### ఘనంగా ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దేశంలోనే హిందుత్వానికి గుర్తింపు తెచ్చి సంస్కృతి నిర్మాణంలో ఛత్రపతి శివాజీ కీలక పాత్ర పోషించారని ఎల్లకొండ గ్రామ చత్రపతి శివాజీ యువసేన సభ్యులు అన్నారు.ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఎల్లకొండ గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రత్యేక వాహనంపై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఉంచి ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరు అని అన్నారు. ఈ పేరు వింటేనే భరతావని పులకించిపోతుందన్నారు.శివాజీ తన చివరి రక్తం బొట్టు వరకూ హిందూ సామ్రాజ్యం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రతీ ఒక్కరూ శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు,గ్రామస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 19, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు డివైడర్ ని ఢీ కొట్టి, విజయవాడ వైపు వెళ్తున్న కారును ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఒక్కరు సాయికుమార్ (33 ), 5 నెలల బాలుడు వీరాన్ష్ ఇద్దరు మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## హిందూ సమాజం కోసం పాటుపడిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్.. యువ నాయకుడు బండి అర్జున్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** హిందూ సమాజం కోసం పాటుపడిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని. శంషాబాద్ కు చెందిన యువ నాయకుడు అర్జున్ యాదవ్ ఉన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం శంషాబాద్ మార్కెట్ శివాజీ ఫోటోకు నివాళులు అర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ తన ధీరత్వంతో నియంతృత్వాన్ని ఎదిరించి, సామాజిక రాజ్య స్థాపనతో సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు... ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం. వారు చూపిన మార్గం ఆదర్శం ఈ కార్యక్రమంలో సురేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బాలుడు మృతి..!

### వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో ఘటన..!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఏడేళ్ల బాలుడు బలి అయ్యాడు.రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వెళుతున్న బాలుడును బస్సు ఢీ కొనడంతో గాయాలపాలైన బాలుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో చోటుచేసుకుంది. బషీరాబాద్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.బషీరాబాద్ మండలంలోని టాకీ తాండాకు చెందిన రాథోడ్ వెంకటేష్ కుమారుడు రాథోడ్ శ్రీరామ్(7) చదువుకుంటున్నాడు.బుధవారం సాయంత్రం తాండాలోని రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా తాండూరు నుంచి క్యాద్గీర వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు(టీఎస్ 34 టీఏ 6545) డ్రైవర్ నిర్లక్ష్యంగా.. అజాగ్రత్తగా నడిపిస్తూ బాలుడును ఢీకొట్టాడు. ఈ క్రమంలో బస్సు కింద పడిన శ్రీరామ్ తలకు, ఛాతి భాగంలో గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు బస్సును అడ్డగించి గాయాలపాలైన శ్రీరామ్ ను 108 సాయంతో తాండూరులోని మాతా శిశు ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని సూచించారు.కొద్ది సేపటికే బాలుడు శ్రీరామ్ మృతి చెందాడు.దీంతో బాలుడు తల్లిదండ్రులు బోరు విలపించారు.ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారణమైన బస్సును స్థానికులు బషీరాబాద్ పోలీస్టేషన్‌కు తరలించారు. అజాగ్రత్తగా నడిపించిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.






## మైతాభ్ ఖాన్ గూడలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు....!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని మైతభ్ ఖాన్ గూడ శివాజీ సేన సభ్యులు అన్నారు. బుధవారం నవాబ్ పేట్ మండలం మైతభ్ ఖాన్ గూడ గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి గ్రామంలో శుభయాత్ర ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వీరుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు.మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య,శివరాజ్, దామోదర్,మహేందర్ గౌడ్, శ్రీధర్,బీర్బల్,నవీన్,శ్రీకాంత్,గ్రామస్తులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంతోపాటు వేములనర్వ కొత్తపేట పోమాలపల్లి, ఆయా గ్రామాలలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొత్తపేట గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో బ్యాండ్ మేళాలతో శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాలాది శ్రీనివాస్ విఠల్ గౌడ్ తట్టేపల్లినరసింహ, మహేష్, శ్రీకాంత్, మహిపాల్,అవ రాఘవేందర్,,శ్రీకాంత్,బల్ రాజ్, మాధవులు, వేణు,ఆంజనేయులు, శ్రీకాంత్, శివ,యాదయ్య, శ్రీను,మల్లేష్, ప్రభాకర్,మల్లేష్,ఆనంద్,మహేష్,శ్యామ్ పర్వతాలు, శివ,రమేష్,వెంకటేష్, మహేష్, అనంద్, నరేష్, పురుషోత్తం,రూపేష్, ప్రవీణ్ రవి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం..!

### సిసి రోడ్ పనులు ప్రారంభం.

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్.



**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని నిడుదవెల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అమీర్, గ్రామమహిళా సంఘం అధ్యక్షురాలు అరుణమ్మ , మాజీ అధ్యక్షుడు బడక మల్లయ్య, కసాబ్ రాజేందర్ దిద్దెల ముత్యాల ,దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ కాజా పాషా ,సిల్వర్ చంద్రయ్య, రొయ్యల జంగేశ్, బైండ్ల నరసింహ, బోడ మల్లేష్ ,నసీర్, యాదయ్య, దిద్దుల ప్రవీణ్, కసాబ్ గోపాల్ ,బోడ కృష్ణయ్య ,వెంకటయ్య, బాలకృష్ణ ,అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## శివాజీ జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలు..



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామం లో బుధవారం కబడ్డీ పోటీలు ప్రారంభించారు. విజేతలకి మొదటి బహుమతి గ్రామ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, రెండవ బహుమతి కాండదా సుదర్శన్ లు యువత కి అందించారు.ఈ కార్యకమం లో సూరమని శంకర్ సూరమోని పర్వతాలు ఆర్గజర్స్ టిల్లు పవన్ ప్రసాద్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు కేటీఆర్ కు లేదు

## సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహా..



మాడ్గుల ఫిబ్రవరి 19 (క్రైమ్ మిర్రర్): గత పది సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలపై అదేవిధంగా ఇతర సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ను విమర్శించే హక్కు కేటీఆర్ కు, బిఆర్ఎస్ నాయకులకు లేదని ఆయన అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణ కేంద్రంలో రైతు పేరుతో చేపట్టిన దీక్ష దొంగ దీక్ష అని వారు ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కేటీఆర్ మాట్లాడటం హాస్యస్పదం అని వారు అన్నారు.పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమాత్రం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో మోసపూరితమైన హామీలతో ప్రజలను నమ్మించి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు ప్రజలను కలవడానికి ఇష్టపడని మీరు ఇప్పుడు అధికారం పోగానే ప్రజలు గుర్తుకొస్తున్నారా అని విమర్శించారు.రైతుల పేర్లు చెప్పుకొని రైతు దీక్ష అని దొంగ దీక్షతో రైతుల సంక్షేమ పథకాల గురించి కేటీఆర్ మాట్లాడే మాటలను ప్రజలు చీకొడుతున్నారని పదేళ్ళు చేసిన పనులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రైతు ఋణమాఫీ అని మోసపూరితమైన హామీతో రెండుసార్లు గద్దెనెక్కి కనీసం ఒక్కసారైనా లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన యేడాది కాలంలోనే రైతులందరికీ భారతదేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాదే అని వారు చెప్పారు. ఋణమాఫీ తో పాటు రైతులందరికీ రైతు భరోసా కింద యేడాదికి ఎకరానికి 12000 / రైతు ఖాతాలో జమ చేస్తున్నామని వారున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు కూలీలను పట్టించుకోకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000/ రైతు కూలీలకు అందజేస్తున్నామని వారు వివరించారు.వరి సాగు చేసే రైతులకు ఉరే అన్నది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరి సాగుచేసే రైతులందరికీ క్వింటాలకు 500రూ రూపాయల బోనస్ అందజేస్తున్నామని వారు గుర్తు చేశారు.రైతుబంధు పేరుతో అసలైన రైతులకు ఇవ్వకుండా గుట్టలకు, వెంచర్లకు,రోడ్లకు,వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు వేసి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసిన ఘనత మీది కాదా అని వారు విమర్శించారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ 10 సంవత్సరాలు ఇవ్వకుండా కాలయాపన చేసింది కేసీఆర్ కాదా అని దుయ్యపట్టారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,రుణమాఫీ చేయలేదని,ఉద్యోగాలు కల్పించలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని పైగా ఇందిరమ్మ ఇండ్లు ఏవి అని అడగడానికి నీకు నోరెట్ల వచ్చింది కేటీఆర్,స్థానిక సంస్థల ఎన్నికలలో కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి తెలంగాణ ప్రజలు చెప్తారని వారు అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం నుండే కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభం అవుతుందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,70 వేల ఉద్యోగాలు పదిలక్షల ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలు చేసిందని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వందల కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతుంటే బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని వారన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల మద్దతుతో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుంటారని వారు ధీమా వ్యక్తం చేశారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ గొప్పతనాన్ని కొనియాడారు అలాగే హిందూ సమాజం కోసం ఎంత గానో కృషి చేసారు అని యువత అందరు కూడా ఛత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలి అని, ధర్మ రక్షణలో భాగస్వామ్యం కావాలి అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీకి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పలు కాలనీలలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా బృందావన్ కాలనీ కార్గో రోడ్డులో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత వీరత్వానికి ప్రతీకగా శివాజీ నిలబడ్డారని అన్నారు. యువతరానికి ఎప్పటికీ పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి శివాజీ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, నోముల రాము యాదవ్, అక్కెం రఘు యాదవ్, మహేందర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, రాజేష్ యాదవ్, కార్తీక్ ముదిరాజ్, భాస్కర్ నేత, ఈశ్వర్ నేత, మల్లేష్ నేత, శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్గా రంగోళ్ల రాజు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** వట్టి నాగులపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ నూతన చైర్మన్ గా రంగోళ్ల రాజు ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రాజును ప్రదీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి నూతన చైర్మన్ కృషి చేయాలని సూచించారు. తమవంతుగా కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.





## ఏఐటీయూసీ నుంచి సిఐటియులో చేరిన ఐలా కార్మికులు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కాటేదాన్ పారిశ్రామిక వాడలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయని కానీ పరిశ్రమల వద్ద పనిచేసే కార్మికులకు కనీస సదుపాయాలు కరువయ్యాయని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. బుధవారం కాటేదాన్ ఇండస్ట్రియల్ ఐలా కార్మికులు ఏఐటియుసి నుంచి సిఐటియులో చేరారు. ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రమోహన్ కార్మికులకు సిఐటియు కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలకు రోజువారి రోడ్లు డ్రైనేజీ ఇతర పారిశుద్ధ పనులకు సంబంధించి చేపట్టడం లేదన్నారు. కార్మికులు తగినంత లేకపోవడంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంత పెద్ద పరిశ్రమల ప్రాంతంలో క్లస్టర్ కు 12 మందిని కేటాయించడం పని ఒత్తిడిని పెంచడమే అని అన్నారు. కార్మికులకు డ్రస్సులు, బూట్లు, చెప్పులు, బ్లౌజులు, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సదుపాయాన్ని కల్పించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులను ఐలా ఇండస్ట్రీస్ ఏరియా రెగ్యులర్ కార్మికులుగా గుర్తించి ఐలా కార్మికులకు అమలు చేస్తున్న వేతనాన్ని ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు ముందుండి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కన్వీనర్ జాజాల రుద్ర కుమార్, ఇండస్ట్రియల్ ఏరియా ఐలా కార్మికులు ఉమా బాబు, అశోక్, రామచందర్, పి లక్ష్మి, పుష్ప, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా జెబా రహమాన్

### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా జెబా రెహమాన్ ఎన్నిక కావడం సంతోషంగా ఉందని నియోజకవర్గం ఇంచార్జ్ మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. ఈ మేరకు ఆమెకు కస్తూరి నరేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ మేరకు మహిళ కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం జెబా రెహమాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శ్రమిస్తానని వివరించారు.

## బిజెఎంసిలో రివైజ్ చేసి పన్నులను అమలు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించిన కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్ లక్ష్మీ శ్రీ

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెరిగిన పన్నులను తగ్గించేలా చొరవ చూపాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి శ్రీ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా పన్నులు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యుడు కట్టడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. సాధారణ పన్నులను అమలు చేసేలా చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే కార్పొరేషన్ కమిషనర్ కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కమిషనర్ సవరించిన పన్నులను అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు హరీష్ గౌడ్ వెల్లడించారు.



# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ విజయవంతం

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి - డి.వై.ఎస్.ఓ సునీల్ రెడ్డి







**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఆరోగ్యానికి మంచిదని, ప్రతి రోజూ ఏదో ఒక ఆట ఆడుతూ ఉంటే ఉత్సాహంగా ఉంటారని, యువత సోషల్ మీడియా, మొబైల్స్ కి దూరంగా ఉండి మైదానం కి దగ్గరగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా యువతకు చాలా ముఖ్యమని వివరించారు. నెహ్రూ యువకేంద్ర మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.

**బహుమతి ప్రదానోత్సవం**

ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నందు గెలుపొందినవారికి విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ ఉదయ్ కుమార్, ఆత్మీయ అతిథి నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్, కోచ్ అక్బర్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన మళ్ళీ గెలుపు కోసం ప్రయత్నించడం వల్ల తప్పకుండా గెలుస్తారని, మంచి ప్రణాళిక శిక్షణా ఉంటే గెలుపు కచ్చితంగా మీ వెంట ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా బహుమతులు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పి.డి లు మనోహర్, యూనిస్, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమా శంకర్, ఉపాధ్యక్షులు లింగనబోయినా సతీష్, కార్యదర్శి సారిక ఉపేందర్, కోశాధికారి అవులూరి సౌమ్య, సభ్యులు నెమలికొండ వంశీ, కాశిమల్ల శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

**విజేతలు వీరే**

కబడ్డీ: స్వేచ్ఛ మహిళా యువజన సంఘం, ఖమ్మం

**వాలీబాల్ :** లీడర్ యూత్ అసోసియేషన్, ఖమ్మం

రన్నింగ్ మహిళా విభాగం

పొల్ల నవ్య (విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఖమ్మం)

**పురుషుల విభాగం**

బి.నాగరాజు (గాయత్రీ డిగ్రీ కళాశాల, ఖమ్మం)

షటిల్‌జి

**మహిళా విభాగం**

ఎస్.నందిని (జాగృతి యువతి మండలి, ఖమ్మం)

**పురుషుల విభాగం**

నెమలికొండ సంతోష్ ( గాయత్రి డిగ్రీ కళాశాల, ఖమ్మం)



## శివాజీ జయంతి సందర్భంగా గుండాల మండలంలో ఛత్రపతి శివాజీ వారసుల బారి ర్యాలీ

### గుండాలలో శివాజీ జయంతి సందర్భంగా శోభాయాత్ర

**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: హైందవ స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా గుండాల మండలంలో శివాజీ మహారాజ్ శోభాయాత్ర నిర్వహించారు బుధవారం చత్రపతి సంభాజీ మహారాజ్ గుండాలలో శోభాయాత్రలో పాల్గొనేందుకు భారీగా తరలివచ్చారు. బిజెపి తరఫున పాల్గొన్న మిత్రులకు శ్రేయోభిలాషులకు కాషాయ రంగుతో కూడిన శాలువాలు అందజేశారు. ఈ సందర్భంగా చత్రపతి సంభాజీ మహారాజ్ కి పటానికి పూజలు నిర్వహించి బైకుల ద్వారా శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర చత్రపతి సంభాజీ మహారాజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రారంభమై గుండాలలో గల్లీ గల్లీ తిరుగుతు ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించారు. శివాజీ జయంతి నిమిత్తంగా మహిళలు చీరలు, తలపై కాషాయరంగు తలపాగాలు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వీధుల్లో బైకు ర్యాలీని తిలకించేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఊరేగింపు ముగిసిన అనంతరం శివజన్మోత్సవ సన్ మధ్యవర్తి మహా మండల్ వారు మహిళలచే హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన చత్రపతి శివాజీ మహరాజ్ నామస్మరణలతో పరిసరాలు దద్దరిల్లాయి. ప్రతి సంవత్సరం శివ జయంతి నిమిత్తంగా వివిధ తరహాలో శోభాయాత్ర చేపట్టాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివ జన్మోత్సవ సందర్భంగా గుజ్జ సోమనర్సయ్య బిజెపి జిల్లా నాయకులు,మరాఠీ బీరప్ప మాజీ మండల అధ్యక్షులు,మచ్చ వివాకర్ రెడ్డి -%దీజేవీ% జిల్లా అధికార ప్రతినిధి పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి గూడ నారాయణ గౌడ్ ,రొయ్యల ఉపేందర్, ఇమ్మడి నాగరాజు శేఖర్, సురేష్, నరేష్, శివ, రాజేష్ ప్రశాంత్ చంద్రశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మైలార్దేవ్పల్లి డివిజన్ మైలర్ దేవ్ పల్లి సర్కిల్ వద్దగల శివాజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విదేశీ శక్తులు దేశంపై విరుచుకుపడ్డప్పుడు భయపడకుండా శివాజీ మహారాజ్ ఎదురోడ్డు పోరాడారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రేమ్ కుమార్, లక్ష్మీ శ్రీ, అనిల్,లక్ష్మారెడ్డి, రాము నేత, రమణ గుప్తా, కిరణ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో కారు బీభత్సం

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి లో కారు బీభత్సం సృష్టించింది గండిపేట్ సిబిఐటి వద్ద అడ్వర్టైజింగ్ పిల్లలను అదుపుతప్పిన కారు ఢీకొట్టడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. గండిపేట్ మండలంలోని నార్సింగి లో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులు అదుపుతప్పి గండిపేట్ సిబిఐటి వద్ద అడ్వర్టైజింగ్ పిల్లర్ను ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎయిర్ బెలూన్స్ తెచ్చుకోవడంతో ప్రాణాపాయం తప్పింది కాగా కారు నుజునజ్జయిందని, ఓవర్ స్పీడ్ వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. శంకర్పల్లి నుంచి నార్సింగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన నవయువ యూత్ క్లబ్ సభ్యులు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** చత్రపతి శివాజీ నేటి యువతకు ఆదర్శనీయుడని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏరువ కుమారస్వామి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో ఓల్డ్ కర్నూల్ రోడ్డు బుద్వేల్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి క్లబ్ సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం శివాజీ జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి జి శ్రీనివాస్, కళ్ళ కిషోర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారు

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు కార్తీక్ రెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ప్రజలు కాంగ్రెస్ పాలనను చూసి విసిగిపోయారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలు అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కు చెందిన 200 మంది కాంగ్రెస్ మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ యువనాయకుడు కార్తీక్ రెడ్డిల సమక్షంలో వారు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనతో విసిగిపోయారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి గెలుపొందడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో సర్వేర్, వహాజ్, ఫరుక్, మోహిన్ భాయ్, ఖాన్, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రవి, ఈశ్వర్ నేత, వెంకటేష్, రాజు, చిరంజీవి, రాజ్ కుమార్, అశోక్ కుమార్, భాస్కర్ నేత,అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రావిర్యాల విజయ డైరీ సమీపంలోభారీ కొండచిలువ భయబ్రాంతులకు గురవుతున్న వాహన దారులు

### రావిర్యాల నుండి హైదరాబాద్ వెళ్ళేవాళ్ళు తస్మాత్ జాగ్రత్తగా

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల విజయ డైరీ సమీపంలోభారీ కొండచిలువ దర్శనమిచ్చింది హైదరాబాద్ నుండి రావిర్యాల వైపు వచ్చే వాహనదారులు ఒక్కసారిగా బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కనిపించడంతో భయాందోళనకు గురైనారు, విజయ డైరీ సమీపం నుండి సిపిడిసి గేటు ఎదురుగా రోడ్డుకు అడ్డంగా ఉండి నెమ్మదిగా రోడ్డు దాటిందని అన్నారు కానీ విజయ డైరీలో,ఎల్ సెక్ లో కార్మికులు పని చేయడానికి కొంతమంది నడుచుకుంటు వెళ్తుంటారు రాత్రి సమయంలో ఆ ప్రదేశమంతా చీకటిగా ఉంటుంది నడచి వెళ్ళేవాళ్ళు చాల ప్రమాదకరణంగా ఉంటుంది కావున తుక్కుగూడ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రావిర్యాల నుండి హైదరాబాద్ వెళ్ళే ప్రధాన రోడ్డుకు ఇరువైపుల స్ట్రీట్ లైట్స్ వేయాలని వహదారులు కోరుతున్నారు.



## శివాజీ మహారాజ్ కు నివాళులర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మొగల్ సామ్రాజ్యం తో పోరాటం చేసిన మహనీయుడు చత్రపతి శివాజీ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బృందావన్ కాలనీ శివాజీ చౌరస్తాలో శివాజీ విగ్రహానికి నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సామ్రాజ్యం నిర్మించిన భారత మాత వీరపుత్రుడని వ్యాఖ్యానించారు. కోట్లాదిమంది భారతీయులకు పోరాట తత్వాన్ని ధైర్యాన్ని నింపిన మరాఠాయోధుడు శివాజీ అని కొనియాడారు. ఆయన తెగింపును నేటి యువత అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, పాండు యాదవ్, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, దయానంద, అమర్, సతీష్, మారుతి, శివరాజ్, శంకర్ రెడ్డి, రాజ్ కుమార్, సంగమేశ్, సుశీల్, యాదగిరి, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## రతన్ టాటా స్నేహితుడు శంతను నాయుడుకు టాటా మోటార్స్‌లో కీలక పదవి

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాకు అత్యంత ఆప్తుడు, టాటా ట్రస్ట్‌లో పిన్న వయస్కుడైన జనరల్ మేనేజర్‌గా, అసిస్టెంట్‌గా వ్యవహరించిన శంతను నాయుడుకు సంస్థలో కీలక పదవి వరించింది. రతన్ టాటా మరణానంతరం శంతనుకు టాటా గ్రూప్ కీలక బాధ్యతలు అప్పగించింది. దేశీయ దిగ్గజ ఆటో మొబైల్ సంస్థ టాటా మోటార్స్‌లో స్ట్రాటజిస్ట్ ఇనీషియేటివ్స్ విభాగానికి హెడ్, జనరల్ మేనేజర్‌గా నియమించింది. ఈ విషయాన్ని శంతను నాయకుడు స్వయంగా సోషల్ మీడియా వేదికగా తెలిపారు.'టాటా మోటార్స్‌లో జనరల్ మేనేజర్, హెడ్- స్ట్రాటజిక్ ఇనీషియేటివ్‌గా కొత్త ప్రయాణం మొదలు పెట్టినందుకు సంతోషంగా ఉంది. మా నాన్న టాటా మోటార్స్ ప్లాంట్ నుంచి తెల్ల చొక్కా, నేవీ ప్యాంట్ వేసుకుని ఇంటికొచ్చేవారు. ఆయన కోసం కిటికీ వద్ద నిలబడి ఎదురు చూసేవాడిని. ఇప్పుడు లైఫ్ ఫుల్ సర్కిల్‌లోకి వచ్చింది' అంటూ లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో శంతను నాయుడు రాసుకొచ్చారు.కాగా, 80 ఏళ్ల రతన్ టాటాకు.. శంతనుతో మంచి అనుబంధం ఏర్పడింది. 2018 నుంచి రతన్ టాటాకు శంతను అసిస్టెంట్‌గా ఉంటున్నారు. వీరిద్దరినీ కలిపింది వీధి శు నకాలే. రతన్ టాటా, శంతను మధ్య భారీగా వయోబేధం ఉన్నా.. అది స్నేహానికి, వ్యాపారానికి ఏమాత్రం అడ్డుకోలేదు. ఒకరిపై మరొకరు చేతులు వేసుకుని మాట్లాడేంత సాన్నిహిత్యం ఏర్పడింది. వీరిద్దరి బంధాన్ని అర్థం చేసుకున్నవారు 'ఏజ్.. జస్ట్ ఎ నంబర్' అని తేల్చేస్తారు.వ్యాపారంతోపాటు సామాజిక సేవలోనూ పరిచయం అక్కర్లేని పేరు రతన్ టాటాది. అలాంటి వ్యాపార దిగ్గజం భుజంపై చేయి వేసి 'ఇంకేంటి డ్యూడ్! ట్విటర్‌లో ఏం ట్వీటావు? ఇన్‌స్టాలో ఫాలోవర్స్ సంగతేంటి?' అంటూ ఆప్యాయంగా పలకరించేంత చనువు, స్నేహం శంతనుకు మాత్రమే ఉంది. రతన్ సేవా కార్యక్రమాలు, ఆయన సోషల్ మీడియా ఖాతాల వెనుక ఈ 30 ఏండ్ల యువకుడి ప్రతిభా నైపుణ్యాలు ఉన్నాయి. రతన్ టాటా చివరి దశలో కేర్ టేకర్‌గా కూడా శంతను నాయుడు వ్యవహరించారు.

## టాటా కార్లపై భారీ డిస్కౌంట్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ఎంపిక చేసిన మాడళ్లపై టాటా మోటర్స్ తాజాగా లక్ష రూపాయల వరకు తగ్గింపు ప్రకటించింది. వీటిలో టియాగో, టిగోర్, ఆల్ట్రోజ్, పంచ్, నెక్సాన్, హరియర్, సఫారీ మాడళ్లున్నాయి. పెట్రోల్/సీఎన్‌జీ రకాల విషయానికొస్తే.. టియాగో మాడల్‌పై రూ.35 వేలు రాయితీ ఇస్తున్నది. రూ.20 వేలు కన్స్యూమర్ డిస్కౌంట్, మరో రూ.15 వేలు ఎక్సేంజ్ డిస్కౌంట్‌లున్నాయి. ఇలాగే టిగోర్‌పై రూ.45 వేలు, ఆల్ట్రోజ్‌లో రేసర్ మినహా మిగతా వేరియంట్లపై రూ.65 వేలు, పంచ్‌పై రూ.25 వేలు, నెక్సాన్ మాడళ్లపై రూ.45 వేల రాయితీలున్నాయి. ఇక ఎస్‌యూవీ మాడైళ్లెన హరియర్, సఫారీ అన్ని డీజిల్ వేరియంట్లపై రూ.75 వేల వరకు డిస్కౌంట్ వస్తున్నది. మరోవైపు, ఆల్ట్రోజ్, నెక్సాన్ డీజిల్ అన్ని రకాలపై 65వేలు, 45వేల చొప్పున డిస్కౌంట్‌లున్నాయి. అయితే ఆల్ట్రోజ్ పెట్రోల్ రేసర్ వేరియంట్‌పై గరిష్ఠంగా లక్ష డిస్కౌంట్ ఉన్నది. జనవరిలోనూ కంపెనీ రూ.85 వేల తగ్గింపునిచ్చినది తెలిసిందే.




# ఏఐదే హవా!

- దేశంలో పెరుగుతున్న ఐటీ నిపుణుల అవసరం
- నైపుణ్యం గల యువత కోసం కంపెనీల యత్నాలు
- పెరుగుతున్న క్యాంపస్ నియామకాలు
- ఏఐ, సంబంధిత నైపుణ్యానికి ప్రాధాన్యత
- వచ్చే ఏడాది క్యాంపస్ నియామకాలు 20 శాతం పెరిగే చాన్స్!
- బీటెక్ విద్యార్థుల్లో చిగురిస్తున్న ఆశలు



హైదరాబాద్: టెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణలకున్న ప్రాధాన్యత దృష్ట్యా తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఐటీ నిపుణుల అవసరం పెరుగుతోంది. దీంతో పలు సంస్థలు నైపుణ్యం గల యువత కోసం అన్వేషిస్తున్నాయి. ఇందులో భాగంగా క్యాంపస్ నియామకాల కోసం కాలేజీల బాట పడుతున్నాయి. మారిన సాంకేతికత అవసరాలకు సరిపోయే నైపుణ్యం ఉన్నవారికే కంపెనీలు ప్రాధాన్యమిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్ వంటి నేపథ్యం ఉన్న వారిని అత్యధిక వార్షిక వేతనంతో ఎంపిక చేసుకుంటున్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో క్యాంపస్ నియాయుమకాలు 20% పెరిగే వీలుందని ఇటీవల నౌకరీ డాట్ కామ్ సర్వే వెల్లడించడం గమనార్హం. పలు దేశాలు భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల(జీసీసీ) ఏర్పాటుపై దృష్టి పెడుతున్నాయి. దీంతో నైపుణ్యం యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అంటున్నారు. వేగంగా విస్తరిస్తున్న జీసీసీలకు అత్యుత్తమ మానవ వనరులు అవసరమని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులు బీటెక్ విద్యార్థుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

**దేశంలో ఏఐ నిపుణులు అంతంతే..**

ఇండక్షన్ అనే సంస్థ వెల్లడించిన నివేదిక ప్రకారం గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు 2025 చివరి నాటికి దేశవ్యాప్తంగా 3.64 లక్షల ఉద్యోగాలు సృష్టించే వీలుంది. ప్రస్తుతం జీసీసీల్లో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 19 లక్షలు కాగా 2030 నాటికి ఇది 28 లక్షలకు చేరుతుందని అంచనా. స్కిల్ ఇండియా రిపోర్టు ప్రకారం 2026 నాటికి దేశంలో 10 లక్షల మందికి పైగా ఏఐ నిపుణుల అవసరం ఏర్పడుతుంది. 2023 ఆగస్టు లెక్కల ప్రకారం దేశంలో 4.16 లక్షల మంది ఏఐ నిపుణులు మాత్రమే ఉన్నారు. అంటే 2026 నాటికి సుమారుగా మరో 6 లక్షల మంది అవసరం కానున్నారు. ఈ నేపథ్యంలోనే అనవసర ఆందోళనలు పక్కనపెట్టి ఏఐని ఆహ్వానించాలని, ఐటీ దిగ్గజ సంస్థకు చెందిన జాకర్ తెలిపారు. ఇవన్నీ గమనంలో ఉంచుకునే విద్యా సంస్థలు ఏఐ, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ లాంటి కోర్సుల్లో ప్రవేశాలు పెంచుకుంటున్నాయి. కంపెనీలు సైతం ఏఐపై పట్టున్న వారికే ప్రాంగణ నియామకాల్లోనూ మంచి అవకాశాలు ఇస్తున్నాయి.

## ప్రత్యేక నైపుణ్యమే ప్రధానం

దేశంలో ప్రతి ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉపాధి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందులో కేవలం 9 శాతం మాత్రమే ఐటీ రంగంలో మంచి ఉద్యోగాలు పొందుతున్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై పట్టు వారినే కంపెనీలు ఎంపిక చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సివిల్, మెకానికల్‌లో బీటెక్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు కూడా ఏఐ, తదితర టెక్నాలజీల్లో సర్టిఫికెట్ కోర్సులు చేస్తేనే క్యాంపస్ నియామకాల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. ఏఐ, డేటా సైన్స్ రంగాల్లోని పట్టభద్రులకు క్యాంపస్ నియామకాల్లో సంప్రదాయ ఐటీ రంగాల నిపుణుల కన్నా 30 శాతం ఎక్కువ వేతనాలు లభిస్తున్నాయి. జీసీసీల్లో అత్యధిక డిమాండ్ కలిగిన టెక్నాలజీల్లో నైపుణ్యం ఉన్నవారికి మంచి ప్యాకేజీలు ఇస్తున్నారు. క్యాంపస్ నియామకాల్లో ఏఐ ఇంజనీరింగ్, జనరేటివ్ ఏఐ, డేటా ఫ్యాబ్రిక్స్, డిస్ట్రిబ్యూషన్ ఎంటర్‌ప్రైజెస్, క్లౌడ్ నేటివ్ ప్లాట్‌ఫామ్స్, అటానమస్ సిస్టమ్స్, డెసిషన్ ఇంటెలిజెన్స్, హైపర్ ఆటోమేషన్, సైబర్ సెక్యూరిటీ మెష్ నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సైబర్ సెక్యూరిటీలో ప్రారంభ వేతనం సగటున ఏడాదికి 9.57 లక్షలుగా ఉంది.

## ఈ-బైక్ సెగ్మెంట్‌లోకి ఓలా


**రోడ్‌స్టర్ ఎక్స్ మోటర్‌సైకిల్ విడుదల..ప్రారంభ ధర రూ.74,999**


**సింగిల్ చార్జింగ్‌తో 501 కిలోమీటర్ల ప్రయాణం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..తాజాగా ఎలక్ట్రిక్ మోటర్‌సైకిల్ సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. రోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్‌లో భాగంగా ఒకేసారి నాలుగు మాడళ్లను పరిచయం చేసింది. వీటిలో రోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్ బైకులు 2.5 కిలోవాట్లు, 3.5 కిలోవాట్లు, 4.5 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన బైకులు రూ.74,999, రూ.84,999, రూ.94,999 ధరతో లభించనున్నాయి. అలాగే రోడ్‌స్టర్ ఎక్స్‌ం మాడల్ 4.5 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ రూ.1,04,999, రోడ్‌స్టర్ ఎక్స్‌ం 9.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ రూ.1,54,999గా నిర్ణయించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఎండీ భావిష్ అగర్వాల్ మాట్లాడుతూ..దేశీయ ఈవీ విభాగంలో చరిత్ర సృష్టించిన సంస్థ..ఈసారి బైకుల సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టినట్లు చెప్పారు.

**రోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్ బైకు ప్రత్యేకతలు..**

- వీటిలో రోడ్‌స్టర్ ఎక్స్‌ం మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 501 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.
- కేవలం 2.7 సెకండ్లలో 40 కిమీ వేగాన్ని అందుకోనున్న ఈ బైకు గంటకు 125 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.
- ఈ బైకులపై మూడేండ్లు లేదా 50 వేల కి.మీ. వరకు వ్యారంటీ కల్పిస్తున్నది.
- ముందస్తుగా ఈ బైకులు బుకింగ్ చేసుకున్నవారికి వచ్చే నెల చివరి నుంచి డెలివరీ చేయబోతున్నది.
- 4.3 ఇంచుల ఎల్‌సీడీ స్క్రీన్, మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్ 5తో తీర్చిదిద్దింది.




## ఎల్ఐసికి మరో జీఎస్టీ నోటీస్

**రూ.105 కోట్ల డిమాండ్‌తో జారీ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) సంస్థకు ఏడేండ్లకుగాను 105.42 కోట్ల వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) డిమాండ్ నోటీస్ జారీ అయ్యింది. ఆయా రాష్ట్రాల్లోని కార్యకలాపాలకు సంబంధించి పన్ను, దానిపై వడ్డీ, జరిమానాలతో కూడిన జీఎస్టీ నోటీస్ బుధవారం వచ్చినట్టు కంపెనీ పేర్కొన్నది. 2017-18 నుంచి 2023-24కు మధ్య కాలానికిగాను తాఖీదులందాయని స్టాక్ ఎక్స్చేంజీలకు ఎల్ఐసీ తెలియజేసింది. అయితే ఈ నోటీస్‌పై లక్నో అప్పీల్స్ కమిషనర్ ఎదుట అప్పీల్ చేసుకునే వెసులుబాటు ఉన్నట్టు సంస్థ వెల్లడించింది. ఇదిలావుంటే 2017-18 నుంచి 2021-22కు మధ్య రూ.101.95 కోట్ల జీఎస్టీ డిమాండ్ నోటీస్ మంగళవారం కూడా ఒకటి అందింది.

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

### భారీగా తరలివస్తున్న భక్తులతో జనసంద్రం

### అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

**అయోధ్య, (క్రైమ్ మిర్రర్):** మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నగరాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు.

# అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

### పచ్చి అబద్ధాలతో రైతులను తప్పదోవ పట్టించే యత్నాలు

### మిర్చియార్డు వద్ద తప్పదోవ పట్టించేలా ప్రసంగాలు

### జగన్ మానసిక స్థితిపై అనుమానాలు ఉన్నాయి

### ఓటమి భారంతో స్పృహ లేకుండా మాట్లాడితే ఎలా

### జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్ధాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్లు ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్‌లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం.. సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటి గురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని చూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయశాఖను అటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమ లోనూ డ్రిప్, స్పిం÷-రక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం. రైతులకు మేలు చేయాలనేదే కూటమి ప్రభుత్వం ఆలోచన‘ అని అచ్చెన్నాయుడు అన్నారు.

## వంశీ పోలీస్ కస్టడీపై విచారణ నేటికి వాయిదా



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** టిడిపి కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. నిందితుల నుంచి కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాలని, దీని కోసం వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులను కస్టడీకి తీసుకోవాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. మరో వైపు.. జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని వంశీ దాఖలుచేసిన పిటిషన్‌పై ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరిగింది. జైల్లో వంశీకి అందిస్తున్న వసతులు ఏంటో తెలపాలని జైలు సూపరింటెండెంట్‌కు న్యాయమూర్తి నోటీసులు ఇచ్చారు. జైలు అధికారులు ఇచ్చిన వివరణ ఆధారంగా వసతుల కల్పనపై కోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది. వంశీ తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఎమ్మెల్యేల శిక్షణాతరగతులు వాయిదా

### ఎమ్మెల్సీ కోడ్‌తో వాయిదా వేసిన ప్రభుత్వం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఇక అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్టాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

## పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

### ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు

**లాహోర్, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.


## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

### ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు

### విచారణను మూడు నెలలకు వాయిదా వేసిన హైకోర్టు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .. హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదన సవాలు చేస్తూ దాఖలైన పిల్ పై హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. లా సెక్రటరీ హైకోర్టుకి పంపిన లేఖ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ న్యాయవాది యోగేష్ అన్నారు. అయితే, బెంచ్ ఏర్పాటుపై తమదే తుది నిర్ణయమని న్యాయస్థానం పేర్కొంది.. ఆ లేఖ తమపై ప్రభావం చూపదన్న న్యాయస్థానం.. స్వతంత్రంగా మేం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.. వేర్వేరు రాష్ట్రాల నుంచి బెంచ్ ల ఏర్పాటు మీద వివరాలు తెప్పించుకున్నట్టు వ్యాఖ్యానించింది.. ఏపీలో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందా లేదా అనే ఇతర అంశాల డేటాను తెప్పించుకుంటున్నామని న్యాయస్థానం చెప్పింది.. అసలు బెంచ్ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు కదా..? అప్పుడే ఎందుకు పిల్ దాఖలు చేశారని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు.. అసలు లేఖ ఇవ్వటమే న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టని.. అది నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ చెప్పారు. లేఖ సారాంశం బెంచ్ అవసరం ఇప్పటికే ఉందని, బెంచ్ ఏర్పాటుకి తీసుకున్నట్టు, బెంచ్‌ని కర్నూల్ లో ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని.. ఇదంతా న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టే అని పిటిషనర్ పేర్కొన్నారు.. కాబట్టి బెంచ్ ఏర్పాటు ప్రతిపాదన పై స్టే ఇవ్వాలని కోరారు.. అయితే, మేం నిర్ణయం తీసుకున్న తర్వాత పిల్ అవసరం ఉండవచ్చు.. ఉండక పోవచ్చు.. కాబట్టి విత్ డ్రా చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది హైకోర్టు.. కానీ, మళ్లీ పిల్ ÷ల్ చేయటానికి కొత్త అంశాలు లేవని ఈ పిల్ ను పెండింగ్ లో పెట్టాలని పిటిషనర్ కోరగా.. 3 నెలలకి వాయిదా హైకోర్టు వేసింది..

## ఎమ్మెల్యేల శిక్షణాతరగతులు వాయిదా

### ఎమ్మెల్సీ కోడ్‌తో వాయిదా వేసిన ప్రభుత్వం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఇక అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్టాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

### అధికారులను బట్టలూడదీస్తామని అనడం దుర్మార్గం

### ఎపి ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు విమర్శ

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ పగటికలలు కంటున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. పోలీసు అధికారులు, ఉద్యోగులపై ఆయన అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించి జగన్ బట్టలూడదీశారని వ్యాఖ్యానించారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా ఆయన మారలేదన్నారు. వినుకొండలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ మంగళవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘ప్రజలు అధికారం నుంచి దించి రోడ్డుపై నిలబెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు. హత్యలు, కిడ్నాప్‌లు, దుర్మార్గాలు చేసిన వాళ్లను జైలుకెళ్లి మరీ ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ చట్టాన్ని గౌరవించేవాడైతే ఇలాంటి సంఘ విద్రోహశక్తులను వెనకేసుకొస్తారా?వైకాపా పాలనలో ఏనాడూ పోలీసులు, ఉద్యోగులను గౌరవించలేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లనూ ఇబ్బంది పెట్టారు. పోలీసులపై జగన్ నోరు పారేసుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించలేం. ఆయన్ను నమ్మిన విశాల్ గున్నీ, పీఎస్‌ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా పరిస్థితి ఏమైందో గమనించాలి. నటి జెత్వానీ, రఘురామకృష్ణరాజు కేసుల్లో తప్పులు చేసిన అధికారులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, గుట్కాలు, గంజాయి కనపడకుండా చేసిన పోలీసుల్ని శభాష్ అనాల్సింది పోయి దుర్భాషలాడడం దుర్మార్గం. చంద్రబాబు పాలనలో పోలీసు విభాగం గౌరవం పెరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధితో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు ఎప్పుడో ఖాయమైంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఆలపాటికి, కూటమి ప్రభుత్వానికి అండగా ముందుకు రావడం మంచి పరిణామం. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించనున్నాం‘ అని జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకుడు నాగశ్రీను రాయల్, భాజపా నాయకుడు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

### వీడియోను విడుదల చ ఏసిన ఎలన్ మస్క్

**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహ వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు.

## గుంటూరులో జిబిఎస్‌తో మరొకరు మృతి

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** గులియన్ బారీ సింద్రోమ్ జీబీఎస్‌తో బాధపడుతూ గుంటూరు సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరొకరు బుధవారం మృతి చెందారు. జీబీఎస్ లక్షణాలతో ఈనెల 2న ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఇదే వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ వ్యాధి బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కలకలం రేగుతోంది. జీబీఎస్‌తో మరి కొందరు బాధితులు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

# పానిండియా డైరెక్టర్‌కి పచ్చజెండా..



'పుష్ప2'తో ఇండియన్ సినిమా రికార్డులన్నింటినీ స్మాష్ చేసేశాడు అల్లు అర్జున్. దాంతో ఆయన చేయబోయే సినిమా ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. టాలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకరైన త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా ఉంటుందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగానే వినిపించింది. అయితే.. బౌండ్ స్క్రిప్ట్‌తోనే త్రివిక్రమ్ సెట్స్‌కి వెళ్లాలని ఫిక్స్ అయ్యారట. అందుకోసం కాస్త సమయం తీసుకోనున్నట్టు సమాచారం. ఈ వేసవిలో కొబ్బరికాయ కొట్టేసినా.. షూటింగ్ మాత్రం ఆలస్యం కానుందని తెలుస్తున్నది. అందుకే.. ఈలోపు అట్లీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే ఆలోచనలో ఉన్నారట బన్నీ. ఇది ఎప్పట్నుంచో అనుకుంటున్న కాంబినేషన్. అయితే.. కొన్ని కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతమైతే ఈ కాంబో దాదాపు ఫిక్సయిందని, త్వరలోనే అధికారిక ప్రకటన కూడా రానుందని బలంగానే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో కథానాయికగా జాన్వీకపూర్ ఫిక్స్ అయ్యిందట. 'పుష్ప2' ఐటమ్ నంబర్ కోసం జాన్వీని సంప్రదిస్తే 'నో' చెప్పింది. బన్నీతో ఐటమ్‌సాంగ్ చేస్తే హీరోయిన్‌గా చేయడం ఆలస్యమవుతుందనే జాన్వీ 'నో' చెప్పిందట. తన అంచనా నిజమై.. అనుకున్నట్టే 'పుష్ప2' వెంటనే బన్నీతో ఛాన్స్ కొట్టేసింది జాన్వీ. అనిరుథ్ ఈ సినిమాకు స్వరాలను సమకూరుస్తారని సమాచారం.



# ఆ హీరోతోనే మోహన్‌బాబు బయోపిక్ తీస్తా : మంచు విష్ణు



తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను 'డైలాగ్ కింగ్' అని, 'కలెక్షన్ కింగ్' అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు. 'కన్నప్ప' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు. ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హోమ్ బ్యానర్ లో తెరకెక్కిన 'ఆకాశం నీ హద్దురా' సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటిచడానికి అంగీకరిస్తారేమో చూడాలి.

# ఫౌజీలో యువరాణిగా?

ప్రభాస్ 'ఫౌజీ' సినిమా నుంచి వస్తున్న అప్‌డేట్లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. నిజానిజాలు ఎలావున్నా.. వినడానికి మాత్రం ఆ వార్తలు ఉత్తేజాన్ని రేకెత్తిస్తున్నాయి. రీసెంట్‌గా ఈ సినిమాలో సాయిపల్లవి కీలక పాత్ర పోషిస్తున్నదనే వార్త మీడియా సర్కిల్స్‌లో హల్‌చల్ చేసింది. ఈ సినిమాలో ఓ ఫ్లాఫ్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందని, ఆ ఎపిసోడ్‌లో సాయిపల్లవి దర్శనమిస్తుందని చాలామంది రాసుకొచ్చారు. ఇప్పుడు మరో కొత్త వార్త మీడియా సర్కిల్స్‌లోనే కాదు, ఫిల్మ్ వర్గాల్లో కూడా బలంగా వినిపిస్తుంది. ఇందులో అలియాభట్ ఓ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నదట. కథ రీత్యా ఇందులో ఓ యువరాణి పాత్ర ఉంటుందట. ఆ పాత్రలో అలియా కనిపిస్తుందని మీడియా టాక్. ఇందులో అనుపమ్‌ఖేర్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టు 'ఫౌజీ' మేకర్సే ప్రకటించారు. మరి అలియా విషయం ఎంతవరకు నిజమో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆ ఎపిసోడ్ అదిరిపోతుందట?



అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్

మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.